01ATP01FF_01ATP01FF.qxd 01-06-2023 PM 11:26 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 02 జూన్ 2023 పేజీలు : 04


# మొదటి విడతగా వైయస్సార్ రైతుభరోసా విడుదల

- అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడి చెక్‌ను - పంపిణీచేసిన ఎమ్మెల్యే పద్మావతి,జిల్లాకలెక్టర్ గౌతమి




మెగా చెక్‌ను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



సమావేశంలో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి

**బుక్కరాయసముద్రం జూన్ 1 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గ్రామ సచివాలయం 1 దగ్గర ఏర్పాటు చేసిన వైయస్సార్ రైతుభరోసా ఐదవ ఏడాది మొదటి విడుత పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి,శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు వైయస్సార్ రైతుభరోసా క్రింద రూ,5500, పియంకిసాన్ కింద రూ,2000 రూపాయలు మొత్తం 7500 రూపాయలను రైతుల ఖాతాలో జమచేయటం జరిగిందన్నారు.అనంతపురం జిల్లాలో రైతుభరోసా కింద 2,89,116 మంది రైతులకు రూ,216.83 కోట్లు నేరుగా రైతుల ఖాతలోకి జమచేయటం జరిగింద న్నారు. శింగనమల నియోజకవర్గం లోని శింగనమల, బుక్కరాయ సముద్రం, గార్లదిన్నె, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాలకు సంబందించి 53,635 మంది రైతులకు రూ,40.23 కోట్లు రైతుల ఖాతలో జమచేయటం జరిగింద న్నారు. మార్చి, ఎప్రిల్,మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన 5,311 మంది రైతులకు 8.35 కోట్లు ఇన్ పుట్ సబ్సిడి విడుదల చేశామన్నారు. శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా అకాల వర్షాలకు నష్టపోయిన 2,312 మంది రైతులకు ప్రభుత్వం నుండి 2,18 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిని విడుదల చేశామన్నారు. మఖ్యంగ రైతులు చిరు ధాన్యాల పై మెక్కువ చూపాల న్నారు. చిరుదాన్యాలు, రాగి,జొన్న, సజ్జ,పెసర.ఉలవ తదితిర పంటలను సాగుచేయాలని రైతులను ఆదేశించారు.ప్రస్తుతం చౌకదాన్య డిపోలో బియ్యం వద్దనుకొనేవారి రాగులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. మన రాష్ట్రంలో రాగులను తక్కువ మంది రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు. చిరుదాన్యాల దిగుబడి పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్,వ్యవసాయశాఖ జెడి చంద్రనాయక్,ఆర్‌డిఒ మదుపూదన్,ఎపిఎంఐపి పిడి ఫిరోజుఖాన్,మచ్చశాఖ డిడి శాంతి,ఎడి వెంకటరాముడు,ఎంపీపీ జునీత, జడ్పిటీసీ భాస్కర్, సర్పంచు పార్వతి,ఎం పిటీసీ కాలవ వెంకటలక్ష్మి,వైసిపి నాయకులు ఆలూరి రమణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి,మండల వ్యవసాయ శాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,ముత్యాలు శీనా, నందినేని మల్లి,పెద్దకొం డయ్య,పురుషోత్తం,కాలవ నారాయణ స్వామి, పూలనారాయణస్వామి, మడకశిర చంద్రమోహహన్, బయపరెడ్డి, లక్ష్మినారాయణ, ముసలన్న,చెదుళ్ల శ్రీనివా స్‌రెడ్డి,జంతులూరు రామ్మెహన్‌రెడ్డి తోపాటు వివిదశాఖల అదికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# 45వేల మందికి రక్షిత స్వచ్ఛమైన నీరు..

- అనంతపురం, కర్నూలు జల్లాల్లో 10 ఆర్‌ఓ ప్లాంట్లను నెలకొల్పిన రెన్యూ

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో మొత్తం 10 ఆర్‌ఓ ప్లాంట్లను రెన్యూ ఏర్పాటు చేసి వాటి ద్వారా సుమారు 45వేల మంది స్థానికులు ప్రయోజనం పొందే విధంగా శ్రీకారం చేపట్టారు. ఆర్‌బి ప్లాంట్ సంస్థాపన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో సమర్ధవంతమైన అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మే 24వ తేదిన ఆర్‌ఓ ప్లాంట్‌ను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి హాజరై ప్రముఖులలో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఎం.మాధవి, కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్ తలారి, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. అనంతపురం ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా సమస్యను పరిష్కరించడంలో రెన్యు చురుకైన పాత్రను మేం అభినందిస్తున్నామన్నారు. నీళ్ల మన మనుగడలో కీలకమైన భాగం. రెవెన్యూ ఏర్పాటు చేసిన ఇలాంటి ఆర్‌ఓ ప్లాంట్‌లు అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అనేక కమ ఉయనిటీలు స్వచ్ఛమైన తాగునీటిని పొందేందుకు దోహదపడుతాయి అన్నారు. ఇందులో భాగంగా రెన్యూ సహవ్యవస్థాపకులు, సస్టైనబులిటీ చైర్‌పర్సన్ వైశాలి నిగమ్ సిన్హా మాట్లాడుతూ.. దాహానికి గురవుతున్న కమ్యునిటీ అవసరాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకునే విషయంలో రెన్యూ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. మేం సమాజానికి తిరిగి ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాం. ఆర్‌ఓ ప్లాంట్ల ప్రకృతిలో సుస్థిరదాయకంగా ఉంటాయి. నీటిని శుద్ధి చేయడానికి అందుబాటులో ఉన్న అత్యంత సమర్ధశంతమైన, ప్రభావవంతమైన పద్ధతుల్లో ఒకటిగా ఇది పరిగణించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా అనంతపురంలో దాదాపు 45వేల మ ందికి స్వచ్ఛమైన, సురక్షితమైన మంచినీటిని అందించగలుగుతాం అని అభిప్రాయ పడ్డారు.



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

# ప్రభుత్వ సాయం సద్వినియోగం చేసుకోండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

రైతుభరోసా-పిఎం కిసాన్ మెగా చెక్‌ను అందిస్తున్న దృశ్యం



**శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

డాక్టర్ వైఎస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకాల క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా జిల్లా అభివృద్ధిలో ప్రముఖ పాత్రపోషిచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్‌నొక్కి రైతుల ఖాతాలలోకి జమచేసే కార్యక్రమాన్ని పుట్టపర్తిలోని సాయి అరామం నందు ప్రత్యేక ఏర్పాట్లతో ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో డా.వైఎస్ఆర్ రైతుభరోసా-పిఎంకిసాన్ పథకం క్రింద 5వ యేడాది మొదటి విడతలో భాగంగా 2,75,331 మంది రైతులకు రూ.206.49 కోట్లు పెట్టుబడి సాయంగా అందించడం జరిగిందన్నారు. వీరిలో 2,74,985 మంది భూ యజమానులు, 17 మంది ఆర్‌ఓఎఫ్ఆర్ రైతులు, 329 మంది కౌలు రైతులకు డా.వైఎస్ఆర్ రైతుభరోసా క్రింద రూ.151.15 కోట్లు పిఎం కిసాన్ క్రింద రూ.54.99 కోట్లు సాయం అందించడం జరిగిందన్నారు. రైతులు అప్పులు తీసుకోకూడదన్న లక్ష్యంతో మూడు విడతలుగా ఈ సాయాన్ని అందించడం జరుగుతోందన్నారు. అలాగే 2023 యేదాది మార్చి నెలలో అధిక వర్షాలు, గాలుల వలన 716 మంది రైతులకు చెందిన 349.13 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు రూ.49.2 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. ఇందులో వ్యవసాయంక్రింద 556 మంది రైతులకు చెందిన 251.43 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.31.22 లక్షల పంట నష్టపరిహారాన్ని, 160 మంది ఉద్యానవన రైతులకు 97.7 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.17.97 లక్షల రూపాయల

మిగతా 2లో...

# నిరుపేదలపై దౌర్జన్యాలు ఆపండి

- సమస్యలు అడిగితే.. కాపు ఆగ్రహమా..!
- కానిస్టేబులా.. లేక వైసిపి కార్యకర్తవా..?
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**బొమ్మనహాళ్, జూన్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎల్‌బి నగర్‌లో గురువారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బలరామిరెడ్డి ఆధ్వర ంయలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యకాపు రామచంద్రారెడ్డి గడపగడప కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజలు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఎమ్మెల్యేను నిలదీశారని, ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానంచెప్పలేక ఆవేశ పడి దుర్భాషలాడటం మంచిది కాదని హితవు పలికారు. గడపగడప కార్యక్రమం నిర్వహిస్తే తప్పా మళ్లీ ఎమ్మెల్యే సీటు ఇవ్వరని కాపు భయపడి గడపగడప నిర్వహిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు సంక్షేమ పథకాలు, ఇళ్ల పట్టాలు, గృహాలు, సాగు భూముల సమస్యలు తీర్చాలని అడిగితే ఎందుకంట ఆవేశ పడుతున్నావని కాపును సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి చేయకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని గ్రామాలకు రావడం ప్రజలు తిరుగుబాటు చేస్తూ ఓర్చుకోలేక పోతున్నారన్నారు. దర్గా హొన్నూరు గ్రామంలో ఫోటో తీయించుకోలేదని మైనార్టీఓటరుపైన మీప్రతాపం చూపించడం న్యాయమా, గోవిందవాడ గ్రామంలో భూములు, కబ్జాలకు గురవుతున్నాయని ఇంటి పట్టాలు ఇవ్వలేదని అడిగితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించటానికే ఎమ్మెల్యే అయ్యావా..? ప్రజలను భయపెట్టడానికి టీడీపీ కార్యకర్తలను అణచివేయడానికి ఎమ్మెల్యే అయ్యావా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న శాంతి భద్రతలను రక్షించాల్సిన కానిస్టేబుల్ రాజకుళ్లాయప్ప ఒక విలన్‌గా, ఒక వీధి రౌడీలా వైఎస్ఆర్ కార్యకర్తగా ప్రజలపై దుర్భాషలాడుతూ వ్యవహరిస్తున్నారని, ఇది ఎంత వకు న్యాయమో అని వారు హెచ్చరించారు. సంక్షేమ పథకాలు, ప్రజల అవసరాలు, ప్రజల సమస్యలు తీర్చలేని వారు రాబోవు రోజుల్లో ఏమని ఓటు అడుగుతారని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేషులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, మండల యూత్ రైతు అధ్యక్షులు రాము, మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, గోరంట్ల వెంకటేషులు, హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, రాయదుర్గం టంకశాల హనుమంతు, వారితోపాటు టీడీపీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డీఈఓ, ఎంఈఓ

- తిరిగి వస్తూ నసనకోట సమీపంలో రోడ్డు ప్రమాదం




గాయపడిన డీఈఓ మీనాక్షి,ఎంఈఓ గోపాల్



డీఈఓను పరామర్శిస్తున్న దృశ్యం

**రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త**

నాడు-నేడు పనుల పరిశీలనకు రామగిరి మండలానికి వచ్చి తిరుగు ప్రయాణంలో నసనకోట వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సత్యసాయి జిల్లా డీఈఓ మీనాక్షి, రామగిరి మండల ఎంఈఓ గోపాల్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా డీఈఓ మీనాక్షి రామగిరి మండల ఎంఈఓ గోపాల్‌తో కలిసి గురువారం రామగిరి, మాదాపురం, నసనకోట, దుబ్బార్లపల్లి, తిమ్మాపురం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించేందుకు వెళ్లారు. తిమ్మాపురం నుంచి తిరిగివస్తుండగా, మార్గ మధ్యంలోని నసనకోట సమీపానికి రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొంది. వెంటనే స్థానికులు రామగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి ప్రథమ చికిత్స అనంతరం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డీఈఓ మీనాక్షి ఎడమకాలు విరిగింది. అదే విధంగా తలలోకి కూడా గాజు ముక్కదూరడంతో తీవ్రంగా రక్తస్రావం జరిగినట్లు తెలిపింది. ఆమెకు ఐసియులో చికిత్స అందిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. అదే విధంగా ఎంఈఓ గోపాల్‌కు తలకు కూడా గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులకు డీఈఓను పరామర్శించేందుకు అనంతపురంకు తరలి వెళ్లారు.

# నాడునేడు పనులను పరిశీలించిన రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్



మొక్కలను నాటుతున్న రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్



నాడునేడు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ అరుణ్‌కుమార్ మనబడి నాడునేడు కార్యక్రమంలో భాగంగా గురువారం గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో జరగే నాడు నేడు పనులను డీఈఓను ఇతర అధికారులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు కూడా నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా విద్యాధికారి, తహాశీల్దారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నలుగురు సిఐలు బదిలీ

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో ఉన్న నలుగురు సిఐలను బదిలీ చేశారు. జిల్లా ఎస్పీ వద్ద విఆర్‌లో ఉన్న జాకీర్ హుస్సేన్‌ను జిల్లా స్పెషల్ బ్రాంచి విభాగానికి, అక్కడున్న చక్రవర్తిని వార్‌కు అనంతపురం వన్‌టౌన్ సిఐ రవిశంకర్‌రెడ్డిని చిత్తూరు వెస్ట్ సిఐగా స్థానిక పిటిసిలో ఉన్న రెడ్డప్పను అనంతపురం వన్‌టౌన్‌కు బదిలీ చేస్తూరేంజ్ డిఐజి అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# నీలంకు ఘనంగా నివాళులు



నీలంకు నివాళులు అర్పిస్తున్న పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో**

దివంగత నేత భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం అనంతపురం నగరంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్ ప్రత్యేకంగా నీలం సంజీవరెడ్డికి నివాళులు అర్పించారు. స్థానిక శ్రీకాంత్‌సర్కిల్‌లోని నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఇతర వివిధ హోదాల్లో నీలం సంజీవరెడ్డి, పనిచేసి జిల్లాకి ఎంతో గుర్తుకు తెచ్చారని, సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం ఇల్లూరులో పుట్టిన నీలం సంజీవరెడ్డి దేశ స్థాయిలో రాణించడం విశేషమని నేతలు కొనియాడారు. నీలం సంజీవరెడ్డి భావితరాలకు ఆదర్శమని అభిప్రాయపడ్డారు.

అనంతపురం నగరంలో నూతనంగా నిర్మించిన

# ఫ్లైఓవర్‌కు నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలి..



ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న పలువురు నేతలు

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నూతనంగా 315 కోట్లతో నిర్మించిన నాలుగు లైన్ల ఫ్లైఓవర్ బ్రిడ్జికి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని ఏడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు తరిమెల కోనారెడ్డి, బెస్త కార్పోరేషన్‌డైరెక్టర్ కెవి.రమణ, వైసీపీ నాయకుడు వెన్నపూస రామచంద్రారెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హోదాల్లో రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో పని చేసి అనంతపురం జిల్లా పేరు జిల్లాకే గుర్తింపు తెచ్చిన నీలం సంజీవరెడ్డి చేసిన సేవలు గుర్తింపుగా క్లాక్ టవర్ వద్దబ్రిడ్జికు ఆయన పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాజీరాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా అనంతపుంర నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో ఉన్న నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నాయకులు అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామానికి చెందిన నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్ సభ స్పీకర్‌గా, భారత రాష్ట్రపతిగా పని చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆ మహానీయుని గుర్తు చేసుకునే విధంగా భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా క్లాక్ టవర్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఆయన పేరు పె ట్టడం సమంజసమని వారు అభిప్రాయ పడ్డారు. జిల్లా వాసులు కోరుకున్నట్టుగా ఆయన పేరు పెట్టడం వల్ల చిరస్థాయిగా నిలిచిపోతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. నీలం సంజీవరెడ్డి జిల్లా, రాష్ట్రం, దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి, వైకాపా నేతలు కెవి.రమణ, వెన్నపూస రామచంద్రారెడ్డి, నీలం అభిమానులు నీలకంఠేశ్వర, గురుమూర్తి, గొల్లారెడ్డి, తిరుపతయ్య, ఆదిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

04ATP01_04ATP01.qxd 01-06-2023 PM 11:23 Page 1



## విద్యాశాఖ సలహాదారుడు కళాశాల కాబట్టే కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు

### - ఫీజు లేమో లక్షలు వసతులేమో అంతంతే
### - ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

అనంతపురం బుక్కరాయసముద్రం మండలం దగ్గర ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో మొన్నటి రోజున రాత్రి విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురవడం జరిగింది. సరైన వస్తువులు కల్పించకుండా విద్యార్థుల నుంచి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి, ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం ఎస్ఆర్ఐటి కళాశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ జరగడానికి కారకులైన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేసి ఈ విధంగా ఫుడ్ పాయిజన్ అయ్యే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన వారిని కఠినంగా శిక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అ ధ్యక్షులు ఇ.కుళ్లాయిస్వామి, ఏఐ ఎస్బి జిల్లా కార్యదర్శి పృధ్వి, ఏఐ ఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దు ల్ ఆలాం, ఎస్ఎఫ్ఐ నా యకు లు చంద్ర, ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్ నాయకులు వంశీ, ఆనంద్, మంజు, రఘు, నా రాయ ణస్వామి, ఏఐఎస్బి నాయ కులు నాగార్జునరెడ్డి, శిరీష్ కుమార్, ధనుష్, ఏఐఎస్ఏ నాయకులు, నితీష్, ఎస్ ఎఫ్ఐ నాయకులు ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న ఐక్య విద్యార్థిసంఘాల నాయకులు

## బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చెయ్యాల్సిందే..!

### - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

మైనర్ బాలికతోపాటు యువ క్రీడాకారులపై లైంగిక వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపి, భారతరెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని ఆయన వ్యతిరేకంగా ఢిల్లీలో రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది. నేపథ్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సమితి నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైంగిక వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీజంతర్ మంతర్ వద్ద మహిళా మల్లయోధులు, ఇతర క్రీడాకారులు శాంతియుత పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తుంటే బిజెపి ప్రభుత్వం భంగం చేయానలి చూడటం హేయమైన చర్యగా భావిస్తున్నా మ న్నారు. ఒలంపిక్స్ కామన్ వెల్త్ తదితర ప్రపంచ స్థాయి క్రీడాపోటీల్లో తమ ప్రతిభను కనబర్చి బంగారు పత కాలను సాధజంచి భారద దేశ కీర్తి ప్రతిష్టలను నలుదిశలా చాటిన క్రీడాకారులను అవమాన పరుస్తున్న భారతీయ జనతా పార్టీని ఎక్కడికక్కడ ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సప్తగిరి సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్య దర్శిలు రమణ, అల్లీపీరా, ఎపి మహిళా సమాఖ్య నేతలు జానకీ, కుర్షిద, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు తదితరులు

## పెరిగిన భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలపై సీపిఐ మండిపాటు

### - పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని - సీపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ డిమాండ్

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో భూములు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును బేషరతుగా ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జగదీష్ విలేకరులతో మాట్లాడారు. ఏపి సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిత్యావసర వస్తువులు, భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. సామాన్య ప్రజల కష్టపడి సంపాదించుకున్న సొమ్ముతో 10 గజాల స్థలం కొనాలంటే రిజిస్ట్రేషన్ చార్జీలకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏకరువు పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో సామాన్య మధ్య తరగతి కుటుంబాల ప్రజలు కనీసం రెండు పూటలా తిండి తినే పరిస్థితి లేకుండా పోతోందని విరుచుకు పడ్డారు. గ్రామ పంచాయితీలు మొదలుకొని మండలాలు, పట్టణాలు, నగరాల్లో అన్ని రకాల భూములకు ధరలు పెంచి సామాన్యులు కనీసం సెంటు స్థలం కొనే పరిస్థితి లేకుండా చేశారని సీఎం జగన్‌పై మండి పడ్డారు. వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలపై పెద్ద ఎత్తున ధరలు పెరగడమే కాకుండా రిజిస్ట్రేషన్‌చార్జీలకు భయపడి ఆయా భూ ములు, స్థలాలు సామాన్య ప్రజలు కొనే పరిస్థి తి లేదన్నారు. ఇప్పటికే వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు, సిమెంట్, స్టీల్, ఇసుక ధరలు ఊహించని విధంగా పోరి గిపోయాయని దీతం ఓ సామాన్య ప్రజలు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున రాలోచించి తక్షణమే పెంచిన రిజిస్ట్రేషన్‌చార్జీలను ఉపసంహరిం చుకోవాలని జగదీష్ డిమాండ్ చేశారు.


సీపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

## నూతన బ్రిడ్జికి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలి

### - ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అధ్యక్షులు గంగాలకుంట నరేష్‌కుమార్‌రెడ్డి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 1 ప్రభాతవార్త

టవర్‌క్లాక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిడ్జికి మాజీ రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అధ్యక్షులు గంగాలకుంట నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాలకుంట నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్ర పతిగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నీలం సంజీవరెడ్డి పనిచేశాంన్నారు. అలాంటి మహానుభావుడు అనంతపురం జిల్లాలో పుట్టడం జిల్లా వాసులుగా మనం చేసుకున్న అదృష్టమన్నారు. ఆయన ఆలోచన విధానంతో దేశంలో, రాష్ట్రంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. వాటి ద్వారా పేదల బ్రతుకులు మారాయన్నారు. నీలం సంజీవరెడ్డి లాంటి మహానుభావుని ఆశయాలను కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు గౌరవించాలని అదేవిధంగా అనంతపురం నగరంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జికి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని, ప్రజాప్రతి నిధులను కోరుతున్నామన్నారు. గతంలో ఆ బ్రిడ్జికి నీలం సంజీవరెడ్డి పేరు వుందని ఇప్పుడు కూడా అదే పేరును కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం తరుపున కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గట్టిరెడ్డి భయపరెడ్డి, జిల్లా అధ్యక్షులు రేనా టి నాగేశ్వర్‌రెడ్డి, రైతు విభాగం ఉపాధ్యక్షులు సూర్య చంద్రారెడ్డి, యువజన విభాగం నాయకులు ఆదికేశవరెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నీలం సంజీవరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

## సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలయ్యేలా చూడాలి

### - సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించిన సమాచార హక్కు చట్టం జిల్లా ప్రభుత్వ మానిటరింగ్ హై లెవెల్ కమిటీ సభ్యులు పూలశెట్టి చలపతి

అనంతపురం కల్చరల్, మే 31 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని 6(1) అప్లికేషన్‌ను పూర్తి స్థాయిలో సమాచారం ఇచ్చేలా అధికారులను ఆదేశం చాలని సమాచార హక్కు చట్టం జిల్లా ప్రభుత్వ మానిటరింగ్ హై లెవెల్ కమిటీ సభ్యులు పూలశెట్టి చలపతి, మరొక సభ్యుడు మఠం ఆనంద్‌కుమార్, రాష్ట్ర ఆర్థిక కమిషనర్ హరి ప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే 6(1) ఆర్‌టిఐ అప్లికేషన్ మొదటి అపీల్ 19 (1) అప్లికేషన్లు ప్రజా సమాచార అధికారులు వెంటనే పరిష్కరించేలా చూడాలని కమిటీ సభ్యులు కమిషనర్‌కు విన్నవించారు. సమాచార హక్కు చట్టం దేశంలో రావడానికి ఎంతో మంది ప్రాణాలు సైతం అర్పించి ఈ చట్టాన్ని వెలుగులోకి తెచ్చారు. సమాచార హక్కు చట్టం అన్నది ప్రజలకు ఒక వజ్రాయుధమని అలాంటి చట్టాన్ని ప్రజల సంక్షే మాలకు, అవినీతిని వెలికితీయడానికి ఉపయోగించాలని ఆర్‌టిఐ కార్యకర్తలకు పూలశెట్టి చలపతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆర్‌టిఐ చట్టాన్ని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం అధికారులలో చులకన భావం తేవడానికి వ్యవహరిస్తున్నారని తగిన సూచనలు ఇవ్వాలని కమిషన్ వారికి తెలియజేశారు.


వినతి పత్రం ఇస్తున్న పూలశెట్టి చలపతి

## పెన్షన్ కోసం వృద్దుల ఎదురుచూపులు..?

పామిడి.

జూన్ 01 ప్రభాతవార్త

ప్రతినెల 1న పెన్షన్ దారులకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ డబ్బులిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్పటికీ ఆధిశగా అధికారయంత్రాంగం చర్యలు చేపట్టక బపోవటం ఫలితంగా పెన్షన్ దారులకు ఇబ్బందులు తప్పటం లేదన్నది పలు వురి వాధన. పట్టణంలోని సరస్వతీ విద్యామందిరం సమీపంలో 4వ వార్డుకు సంబందించిన వృద్దులు గురువారం పెన్షన్ కోసం పెన్షన్ పంపిణీ దారుడుడైన వాలంటరీ కోసం ఎదురు చూడా ల్సిన దుస్థితే అందుకు నిదర్శనం. రెక్కాడితే కానీ డొక్కాడదన్నది ఒకప్పటి సామెత ప్రస్తుత తరుణంలో రెక్కాడకున్నా ప్రభుత్వం అందస్తున్న పెన్షన్ ఆల స్యమైతే అనేక కుటుంబాల్లో వృద్దులకు ఆదరణ కరువవుతోందన్న అభి ప్రా యాలు వ్యక్తమవుతు న్నాయి. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పెన్షన్ ద్వార వృద్దుల జీవనం సాగుతున్న క్రమంలో ప్రతినెల 1న రానున్న పెన్షన్ కోసం వారు గంపెడాసెతో ఎదురు చూస్తుంటారు. ఇప్పటికైనా అధికారయంత్రాంగం స్పందించి వృద్దులకు క్రమం తప్పకుండా సకాలంలో పెన్షన్‌ను అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తూ వృద్దుల జీవన విధానానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనావుంది.


పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వృద్దులు.

## కత్రిమలలో ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య

పామిడి, జూన్ 01 ప్రభాతవార్త

మండల పరిదిలోని కత్రిమల గ్రామంలో యువ రైతు మహేష్ (30) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన గురువారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి గ్రామస్థులు తెలిపిన వివరాలిలావున్నాయి.. గ్రామానికి చెందిన మారెన్న కుమారుడు మహేష్‌కు బార్య రూప నెలల కుమారుడు ఉన్నారన్నారు. యువ రైతు మహేష్ తనకు ఉన్నటు వంటి రెండెకరాల వ్యవసాయ పొలంకు అదనంగా మరో పదెకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వేరుశెనగ, వరి పంటలను సాగు చేశాడన్నారు. పంటలను సాగు చేసేందుకు విత్తనాలు, ఎరువుల కొనుగోలు కోసం దాదాపు రూ.10 లకల వరకూ అప్పు చేశాడని తెలిపారు. అప్పులు ఇచ్చిన వారు తీరుకున్న అప్పు చెల్లించాలని వత్తిడి తీసుకురావటం సాగు చేసిన పంటలు ఇంకా చేతి కందకపోవటంతో మనోవే ధనకు గురైన యువ రైతు మహేష్ ఉరి వేసుకోగా గుర్తించిన బంధువులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించటం జరిగిందన్నారు. యువ రైతు మహేష్ మృతి బాధాకరం అని ప్రభుత్వం ఆయన కుటుంబానికి ఎక్స్ గ్రేసియా చెల్లించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతుని బార్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.


రైతు మహేష్ మృతదేహం.

## ఉరవకొండ ప్రాంతంలో భారీగా పెరిగిన భూముల ధరలు..!

### - రిజిస్ట్రేషన్ శాఖద్వారా ప్రభుత్వానికి పెరుగనున్న ఆదాయం - నాలుగేళ్ల తరువాత ధరల పెరగడంతో భూ యజమానుల ఆనందం - జూన్ I నుంచి అమలులోకి వచ్చిన భూముల కొత్త ధరలు

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగాయి. రిజిస్ట్రేషన్ శాఖకు అత్యధిక ఆదాయాన్నిచ్చే ప్రాంతాల్లో భూముల ధరలను పెంచుతూ ప్రభు త్వం నిర్ణయం తీసుకోగా కొత్త ధరలు జూన్ 1 నుండి అమలులోకి వచ్చాయి. దీంతో ఉరవకొండ మండలంలోని ఉరవకొండ పట్టణంతోపాటు ఆమిద్యాల, బూదగవి, లత్తవరం, వజ్రకరూరు, పాల్తూరు, విడపనకల్లు, హావళిగి ప్రాంతాల్లో భూముల ధరలు పెరిగాయి. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇదివరకు డ్రై, వెట్, గార్డెన్ భూములు ఎకరం ధర 3 లక్షల రూపాయలుగా ఉండగా 4.5 లక్షల రూపాయలకు, హౌస్ సైట్ల కోసం వినియోగించే వ్యవసాయ భూమి 50 లక్షల నుండి 70 లక్షలకు, హౌస్‌సైట్ల భూమి 72.6 లక్షల నుండి 1.69 కోట్లకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్ల పక్కనగల భూములు 7 లక్షల నుండి 12 లక్షలకు పెరిగాయి. ఆమిద్యాల పంచాయతీ పరిధిలో డ్రై, వెట్, గార్డెన్ భూమి ఎకరం ధర ఇదివరకు 1.10 లక్షలుకాగా 3 లక్షలకు, హౌస్‌సైట్లకు విక్రయించే వ్యవసాయ భూమి 26 లక్షల నుండి 60 లక్షలకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్లకు ఆనుకొనివున్న భూములు 1.3 లక్షల నుండి 4 లక్షలకు, హౌస్‌సైట్ల భూమి 29.04 లక్షల నుండి 96.8 లక్షలకు పెరిగాయి. బూదగవి పంచాయతీ పరిధిలో డ్రై, వెట్, గార్డెన్ భూమి ఎకరం ధర ఇదివరకు 1.2 లక్షలుకాగా 3లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 16 లక్షల నుండి, 60 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 23.23 లక్షల నుండి 1.21 కోట్లకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొనివున్న భూమి 1.5 లక్షల నుండి 5 లక్షలకు పెరిగాయి. లత్తవరం పంచాయతీ పరిధిలో డ్రై, వెట్, గార్డెన్ భూమి ఎకరం ధర ఇదివరకు 1.2 లక్షలుకాగా 3లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 16 లక్షల నుండి 60 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 23.23 లక్షల నుండి 1.21 కోట్లకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొనివున్న భూమి 1.4 లక్షల నుండి 5 లక్షలకు పెరిగాయి. వజ్రకరూరు మేజర్ పంచాయతీ పరిధిలో డ్రై, వెట్, గార్డెన్ భూమి ఎకరం ధర ఇదివరకు 1.5 లక్షలుకాగా 3 లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 30 లక్షల నుండి 48.4 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 43.56 లక్షల నుండి 1.21 కోట్లకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొనివున్న భూమి 2.5 లక్షల నుండి 5 లక్షలకు పెరిగాయి. విడపనకల్లు మేజర్ పంచాయతీలో డ్రై ల్యాండ్ ఎకరం ధర 1.5 లక్షల నుండి 3 లక్షలకు, వెట్, గార్డెన్ భూమి 1.8 లక్షల నుండి 4 లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 33 లక్షల నుండి 48 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 38.72 లక్షల నుండి 96.80 లక్షలకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొని వున్న భూమి 2.5 లక్షల నుండి 6 లక్షలకు పెరిగాయి. పాల్తూరు పంచా యతీ పరిధిలో డ్రై ల్యాండ్ ఎకరం ఇదివరకు 1.2 లక్షలు కాగా 3 లక్షలకు, వెట్, గార్డెన్ భూమి 1.5 లక్షల నుండి 4లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 16 లక్షల నుండి, 60 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 23.23 లక్షల నుండి 96 లక్షలకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొనివున్న భూమి 1.5 లక్షల నుండి 4 లక్షలకు పెరిగాయి. హావళిగి పంచాయతీ పరిధిలో డ్రై ల్యాండ్ ఎకరం ధర ఇదివరకు 1.2 లక్షలుకాగా 3 లక్షల రూపాయలకు, వెట్, గార్డెన్ భూమి 1.5 లక్షల నుండి 4 లక్షలకు, హౌస్‌సైట్ల కోసం విక్రయించే వ్యవసాయ భూమి 21.29 లక్షల నుండి 60 లక్షలకు, హౌస్ సైట్ల భూమి 26.62 లక్షల నుండి 96 లక్షలకు, జాతీయ, రాష్ట్ర, జెడ్‌పీపీ, మండల రోడ్డుకు ఆనుకొనివున్న భూమి 1.5 లక్షల నుండి 4 లక్షలకు పెరిగాయి. వీటితోపాటు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో హౌస్ సైట్ల చదరపు గజం ధర కనిష్టంగా 1,500 రూపాయలు ఉండగా 4,500 రూపాయలకు పెరిగింది. ఆమిద్యాల పంచాయతీలో చదరపు గజం ధర 600 నుండి 2వేల రూపాయలకు, బూదగవి, లత్తవరం పంచాయతీల్లో 480 నుండి 2,500 రూపాయలకు పెరిగాయి. వజ్రకరూరు మేజర్ పంచాయతీలో చదరపు గజం ధర కనిష్టంగా 900 ఉండగా 2,500 రూపాయలకు, విడపనకల్లు మేజర్ పంచాయతీలో చదరపు గజం ధర 800 నుండి 2వేల రూపాయలకు, పాల్తూరు పంచా యతీలో చదరపు గజం ధర 480 నుండి 2వేల రూపాయలకు, హావళిగి పంచాయతీలో 550 నుండి 2వేల రూపాయలకు పెరిగింది. ధరల పెరుగుదల కారణంగా స్టాంప్ డ్యూటీలు కూడా పెరిగి ప్రభుత్వ ఖజానాలకు ఆదాయం పెరుగనుంది.


ఉరవకొండలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## ధర్మవరంలో విచిత్రమైన సంఘటన

### - భార్య లాంగ్ చైన్ మింగేసిన భర్త
### - మూడు నెలలుగాకడుపులోనే ఉన్న లాంగ్ చైన్

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ధర్మవరంలో గురువారం విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. ధర్మవరం పట్టణం రాజేంద్రనగర్‌కు చెందిన రామాంజినేయులు రోజులుగా భార్య బంగారు లాంగ్ చైన్ మింగేసి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అనంతపురం ఆసుపత్రి వైద్యులు ప్రత్యేక చికిత్స నిర్వహించి గొలుసు బయటకు తీసిన సంఘటన తెలియ వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మతిస్థిమితం లేని రామాంజినేయులు గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చివరకు మాటలాడలేని స్థితికి చేరకున్నాడు. ఈ పరిస్థితిలో మొదట రామాంజినేయులుని బత్తపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులకు షాక్ తగిలినంత పనైంది. డాక్టర్లు ఆపరేషన్ చేసి బంగారం చైన్ తీసివేయాలని చెప్పారు. డబ్బు పెట్టుకునే స్తోమత లేక రామాంజినేయులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. చిన్నకుట్టుకూడ లేకుండా చైన్ బయటకు తీసిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఎలాంటి ఆపరేషన్ లేకుండానే డాక్టర్ సుకుమార్ నోటి ద్వారానే చైన్ తీసేశారు. వైద్యుల చొరవకు బాధితుల కుటుంబాల వారు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా నీలం సంజీవరెడ్డి వర్ధంతి వేడుకలు

### - నూతన ఫ్లైఓవర్‌కు నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలి


నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ తరిమెల కోనారెడ్డి

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామానికిచెందిన నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా లోక్ సభ స్పీకర్‌గా, భారత రాష్ట్రపతిగా పని చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా వారు కొనియాడారు. ఆ మహానీయున్ని గుర్తు చేసుకునే విధంగా భావి తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచేలా నూతన ఫ్లైవోర్‌కు ఆయన పేరు పెట్టడం సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన జిల్లాకు, రాష్ట్రం, దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అద్యక్షులు రమణ, వెన్నపూస రామచంద్రారెడ్డి, నీలం అభిమానులు నీలకంఠేశ్వర, గురుమూర్తి, గొల్లారెడ్డి, తిరుపతయ్య, ఆదిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి బదిలీ

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల వ్యవసాయ అధికారిగా పని చేస్తున్న చిన్నమ్మ బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన మండల వ్యవసాయ అధికారిగా అన్నమయ్య జిల్లా నుంచి అన్వేష కుమార్ నియమి తులయ్యారు.


ఏఓ చిన్నమ్మ

## ప్రభుత్వ సాయం సద్వినియోగం చేసుకోండి

( మొదటి పేజీ తరువాయి ) పంట నష్టపరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేకోవాలని, ఇప్పటికే విత్తన వేరుశనగకాయల పంపిణీ ప్రారంభించామని, రైతులకు సరిపడ విత్తనకాయలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరజమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా పరిపాలన సాగిస్తున్నా నని, గత పాలకులు రైతులకు అబద్ధపు హామీలు గుప్పించి వాటిని నెరవేర్చలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రైతులకు ఎంతో మేలు చేశారని, ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రైతును రాజును చేయడమే లక్ష్యంగా విత్తనం విత్తినప్పటి నుండి పంట కోసి అమ్మేవరకు రైతులకు అండగా నిలస్తున్నారన్నారు. అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా 5వ యేడాది మొదటి విడత రైతు భరోసా పెట్టుబడి సాయం అందించారని, జగనన్న ప్రభుత్వం రైతుల మేలుకోరే ప్రభుత్వ మన్నారు. అనంతరం రైతుభరోసా-పిఎం కిసాన్ మొదటి విడత సాయం రూ.206.49 కోట్ల మెగా చెక్‌ను రైతులకు జిల్లా కలెక్టర్, జడ్పిచైర్‌పర్సన్ తదితరులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ విద్యావతి, ఎంపిపి రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, రైతులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ముఖ్యకార్యదర్శితో వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి డా.జవహర్ రెడ్డి వెలగపూడి నుండి అన్ని జిల్లాల కలెక్టర్ నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ నందు జగనన్నకు చెబుదాం, రెవెన్యూ, రీ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, పర్యాటక కార్పోరేషన్ భూ సమస్యలు, టవర్లకు భూ కేటాయింపు, స్పందన గ్రీవెన్స్‌లు, హౌసింగ్, ఇళ్ళస్థలాలు, నిర్మాణాలు పిఆర్అండ్ఆర్‌డి తదితర అంశాలపై పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన వీసిహాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డిఆర్‌ఓ కొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో విలేజ్ సర్వేయర్లు రైతుల భూ విస్తీర్ణంకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలు వేగవంతం చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను సంతృప్తి కర స్థాయిలో పరిష్కరించేలా చూడాలని, భూసేకరణకు సంబంధించిన పనులు, ఫిర్యాదులను పరిష్కారం చూపేలా ఉండాలని సూచించారు. ఇళ్ళ నిర్మాణాలను పూ ర్తి చేయడానికి ఎస్‌హెచ్‌జి రుణా లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాలిడ్ వెస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ మెనేజ్‌మెంట్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, డిఆర్‌డిఎ పిడి నరస య్య, హౌసింగ్ పిడి చంద్ర మౌళిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్టీని విమర్శించడం బాకే హాజీబుల్లా తగదు

### - తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా

అనంతపురం అర్బన్, జూన్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి చెందిన బాకే హాజీబుల్లా పార్టీకి రాజీనామా చేశారు. వైఎస్ఆర్‌సిపి పార్టీకి చేరుతున్నాను అని చెప్పడం చాలా శోచనీయం అని అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా తెలిపారు. ఆయన తెలుగుదేం పార్టీలో ఉంటూ పదవులు అనుభవించి తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు ఏమిచెయ్యలేదని చెప్పడం భావ్యమా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశ పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుంచి ఆయన ఏనాడు పార్టీ కార్యక్రమాలలో పాల్గొనలేదు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనలేదు. అసలు ఆయన తెలుగు దేశం పార్టీలో ఉన్నాడో లేదో ఎవరికి తెలియదు. అలాంటిది ఆయన తెలుగు దేశం పార్టీ వీడుతున్నానని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది. బాకే హాజీబుల్లాకి తన స్వంత డివిజన్‌లో ప్రజా మద్దతులేదు. అలాగే చంద్ర బాబు నాయుడు మైనార్టీలకు ఏమిచెయలేదు అని చెప్పడం దారుణం. రంజాన్ తోఫా, దుల్హాన్ పథకము, మైనార్టీ సబ్సిడి లోన్లు దుకాణ మకాన్, మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనం, మసీదు మరమ్మత్తులకు, తెలుగుదేశం ప్రభు త్వం ఉన్నప్పుడు అమలు పరిచిన పథకాలు కూడా, ఇవన్నీ ఇప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం అటకెక్కించిన విషయం హాజీబుల్లాకి తెలియదా, వైఎస్ఆర్‌సిపి ఎన్నికలప్పుడు మైనార్టీలకు ఎన్ని వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చారో కనీ సం ఒకటైన అమలుపరచారో, ఇవన్నీ మీకు తెలియదా, అలాగే దేశంలో ముస్లింల పట్ల జరుగుతున్న దాడులను తెలుగుదేం పార్టీ ఖండించడం లేదు అని చెప్పారు. యన్ఆర్‌సి/సిఎఎ హిజాబ్‌ల గురించి మన రాష్ట్రంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలు జరిగితే ముఖ్యమంత్రి ఈ విషయమై నోరు మెదపలేదు. ఈ విషయం మీకు తెలియదా, మీ స్వలాభము కొరకు, ఏదో లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో తల్లి లాంటి పార్టీని విమర్శిస్తే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లే. మీపైన మైనార్టీలలో కొద్దిపాటి గౌరవం కూడా ఇప్పుడు పోగొట్టుకున్నారని ఆయన తెలిపారు. మీరు పార్టీ మారిన తెలుగుదేశంపార్టీకి ఎటువంటి నష్టము లేదు. మీరు మారిన దయచేసి ఇలాంటి చౌకబారు మాటలు మానుకోవాలని, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా తెలిపారు.


మాట్లాడుతున్న జెయం బాషా

## సమ్మర్ స్పెషల్ ఒలింపిక్‌కు ఎంపికయిన ఆర్‌డీటి క్రీడాకారులు

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 1,ప్రభాతవార్త: జర్మనీలోని బెర్లిన్‌లో జరగనున్న సమ్మర్ స్పెషల్ ఒలింపిక్ కోసం ఆర్‌డీటీ పాఠశాల నుండి మా స్పెషల్ ఒలింపిక్ ప్లేయర్స్ మొత్తం నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు. సమ్మర్ స్పెషల్ ఒలిం పిక్ ఈ నెల 12 నుండి 28 వతేది వరకు జరుగుతాయ్కన్నారు ఆర్‌డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్,ఆర్‌డీటీ డిఐడి డైరెక్టర్ ఆర్.దశరథ రాముడు మరియు క్రీడాకారులు హాజరయ్యారు.ఈ సందరంగా మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ ప్రత్యేక ఒలిం పిక్స్‌లో భారతదే శానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు మరియు కోచ్‌లకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.రాబోయే ఈవెంట్ లలో పతకాలు సాధించి ఆర్‌డీటీకి మరియు అనంతపురంనకు గుర్తింపు తెవాలని అకాంక్షించారు.


క్రీడాకారులతో మాంచో ఫెర్రర్

## నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్త

నూతన ఆత్మకూరు మండల తహశీల్దార్‌గా షర్మి ళ గురువారం పదవీ బాధ్య తలు స్వీకరిం చారు. ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నాగ భూషణం దీర్ఘకాలిక సెలవులపై వెళ్ళడంతో కొద్ది నెలలుగా డిప్యూటి తహశీల్దారే, తహశీ ల్దారగా విధులు నిర్వహించేవారు. పెద్దపప్పూరులో తహశీ ల్దార్‌గా విధులు నిర్వహి స్తున్న సి.షర్మిళను ఆత్మ కూరు తహశీల్దార్‌గా బదలీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.రెవిన్యూ సిబ్బంది అందురూ తమ విధుల పట్ల బాధ్య తగా వ్యవహ రించాలని,ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించా లని ఆమె తెలిపారు.కొత్తగా వచ్చిన తహశీల్దార్‌కు రెవిన్యూ సిబ్బంది శుభాకా ంక్షలు తెలియజేశారు.


ఆత్మకూరు తహశీల్దార్ సి.షర్మిళ

# కదిరి- రాయచోటీ రహదారి పనులు వేగవంతం చేయాలి

## - నిర్లక్ష్యం వహిస్తే ప్రజలతో కలిసి రస్తారోకో, ధర్నాలు చేస్తాం... -సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

నంబులపూలకుంట, జూన్ 1, ప్రభాతవార్త:

పోలవరం నీళ్ళు తెచ్చి శ్రీ సత్యసాయి జిల్లా రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక శివాలయం ప్రాంగణంలో సిపిఐ కార్యకర్తల సమావేశంను సిపిఐ మండల అధ్యక్షులు వంకమద్ది జి. రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సత్యసాయి జిల్లాలో రైతులకు త్రాగునీరు, సాగునీరు అందించే వరకు రైతులతో కలిసి సిపిఐ పార్టీ ఆందోళన కార్యక్రమాలను ఉధృత ం చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో సోలార్ ప్రాజెక్ట్‌కు భూములు కోల్పోయిన సుమారు 200 మందికిపై సాగు రైతులకు పరిహారం అందాల్సి ఉందని, అదేవిధంగా మరో 46 మంది పట్టాదారుపాస్ పుస్తకాల రైతులకు పరిహారం అందకుండా నిలుపుదల చేశారని తెలిపారు. వెంటనే వీరందరికీ పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పక్ష నాయకుడి హోదాలో వచ్చిన సమయంలో ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే పరిహారం విషయంలో ఇంతవరకు రైతులకు న్యాయం చేయకుండా రైతులను నట్టేన ముంచారన్నారు.

పార్లమెంట్ భవనాన్ని కూల్చి నూతన భవనాన్ని ఎందుకు నిర్మించాల్సి వచ్చిందంటే స్వతంత్ర పోరాటంలో తెలంగాణా సిపిఐ పార్టీ తరుపున పార్లమెంట్ సభ్యునిగా రావి నారాయణరెడ్డి అప్పట్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంఒగా ఆయ నతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభింప చేశారని గుర్తు చేశారు. అయితే నూతనపార్లమెంట్ భవనాన్ని ప్రారంభానికి నలుగురు స్వాములు తప్ప రాష్ట్రపతిని సైతం ఆహ్వానించకుండా ప్రారంభించారని సిపిఐ నాయకులు విమరి ్శంచారు. గతంలో బీజేపి ప్రభుత్వం ఏర్పాటు గ్యాస్ ధర రూ. 450 ఉండగా ప్రస్తుతం సుమారు రూ. 1500కు చేరుకుందని సిపిఐ నాయకులు తెలిపారు. గ్యాస్ ధరను అమాంతం పెంచిన బీజేపికి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెం డు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఉద్యోగాలు ఇచ్చి న దాఖలాలు లేవని, ఉన్న ఉద్యోగాలకే కోత పెడుతున్నారని విమర్శించారు. నోట్ల రద్దు బీజేపి నాయకులకు లాభం చేకూర్చడం తప్పా పేదలకు మేలు జరగలేదని సిపిఐ పార్టీ నాయకులు విమర్శించారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

నోట్ల రద్దుతో నల్లధనాన్ని వెలికి తీయ డం జరుగుతుందని చెప్పి నోట్లు రద్దు చేసి బీజేపికి న్యాయం చేసు కోవడం తప్పా పేదలకు న్యాయం జరగలేదన్నా రు. కేంద్ర ప్రభు త్వం తీసుకువచ్చిన జిఎస్టి పరిధిలోకి డీజిల్, పెట్రోల్ తీసు కువచ్చి న్యాయం చేయాలన్నారు. మనం ఉపయోగించే ప్రతి వస్తువ ్ను జిఎస్టి పరిధిలోకి తెచ్చారు కానీ పెట్రోల్, డీజిల్ తీసుకురావడంలో బీజేపి నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కదిరి-రాయచోటీ రహదారిని వేగవంతగా పను లును పూర్తి చేయకపోతే రోడ్లపై ప్రజలతో కలిసి రాస్తారోకో, ధర్నా కార్యక్ర మాలను ఉధృతం చేయాల్సిన దుస్థితి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇప్పటి కైనా అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మత్తులు పనులు వేగవతం చేసి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రవంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సిపిఐ డివిజన్ సెక్రటరీ కదిరిప్ప, సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి రాజేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఇలియాజ్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మధు నాయక్, సిపిఐ మండల కార్యదర్శి రామ్మోహన్, రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణరెడ్డి, గంగులప్ప, రాజారెడ్డి,హుసే ్న్, కృష్ణ, బాబ్‌జాన్, సాయితేజ్, ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యాడికిలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి - ఎంపి రంగయ్యకు వినతి

యాడికి, జూన్ 1 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల వైసిపి కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అనంతపురం ఎంపి తలారి రంగయ్యకు వినతి పత్రం అందచేశారు. గురువారం ఎంపి తలారి రంగయ్య యాడికి పట్టణంలో పర్య టించారు. ముందుగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎం పిపి ఉమాదేవి ఆహ్ ్వనం మేరకు ఆయన వారి నివాసానికి చేరుకుని కాసేపు స్థానిక నాయకులతో ముచ్చటించారు. బొంబాయి రమేష్‌నాయుడు మాటా ్లడుతూ యాడికిలో ప్రభుత్వ కళాశాల మంజూరుకై మండల ప్రజా పరిషత్ అధ్య క్షురాలు అధ్యక్షతన మండల తీర్మానం చేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపి తలారి రంగయ్యకు పంపడం జరుగుతుందని ఎంపిపి ఉమాదేవి, బొంబాయి రమేష్ నాయుడు తెలియ చేశారు. అనంతరం ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుపై తన వంతు కృషి చేస్తానని, రాష్ట్ర ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లి కళా శాల ఏర్పాటు చేసే విధంగా అవసరమైతే ముఖ్య మంత్రి జగ న్‌మోహన్‌రెడ్డితో చర్చించి పేద విద్యార్థుల చదువుకై యాడికి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరను న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ కాసా చంద్రమోహన్, ఎంపిటిసి రాజు యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఎంపి తలారి రంగయ్యకు వినతిపత్రం అందచేస్తున్న వైకాపా నాయకులు

## యాడికి ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఒ

యాడికి, జూన్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యా ధికారి డిఎంహెచ్ఒ వీరబ్బాయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికారు ్లను పరిశీలించారు. వైద్యశాలలో వున్న సిబ్బంది హాజరును గమనించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు ప్రబ లకుండా మందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, మలేరి యా రోగులు వైద్యశాలకు వస్తే వారి కాలనీ వివరాలు తెలుసుకుని ఆ ప్రాంతానికి వెళ్లి ఆ ప్రదేశం అపరిశుభ్రంగా వుంటే పరిసరాలను శుభ్రం చేసు కునేలా చేయాలని, తగు జా గ్రత్తలు సూచనలు సలహాలు అందించి దోమలు ప్రబలకుండా తీసుకో వాల్సిన ముందస్తు జాగ్రత్తలతో అగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసన్‌రెడ్డి, వైద్యులు శ్రీరామ్, వైద్యసిబ్బంది జుబేదా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ వీరబ్బాయి

## ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి - జె.సి అశ్మిత్‌రెడ్డి

పెద్దపప్పూరు, జూన్ 1 ప్రభాతవార్త

ఈదురుగాలుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలు గుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి అన్నారు. మండలం లోని షేక్‌పల్లి, పెద్దపప్పూరు గ్రామాల్లో ఈదురుగాలులకు నేలకొరిగిన అరటి, మొక్కజొన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదురుగా లుల కారణంగా గ్రామాల్లో అరటి, మొక్కజొన్న పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం పంట నష్టాన్ని పరిశీలించి ఆదుకోవాలని అనంతరం ఆర్డీఒ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులకు ఫోన్ చేసి రైతుల పరిస్థితిని వివరించి ఆదుకోవాలని ఆయన కోరారు.



రైతులతో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

# అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి..

## - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

తనకల్లు, జూన్ 1, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సిపిఐ పార్టీ వివిధ ప్రజా సంఘాల నాయకులతో, కార్యకర్తలతో గురువారం సమీక్షా సమావేశం రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వలు విఫలమయ్యాయని ఐక్య పోరాటాల ద్వారా వాటిని పరిష్కరించే విధంగా పార్టీ శ్రేణులు, నాయ కులు ముందుకెళ్ళాలని సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పార్టీ అని, ఆహార భద్రత చట్ట ్ం, సమాచార హక్కు చట్టం,ఉపాధి హామీ పథకం ఇలాంటి మరెన్నో పథకాలను అప్పుడున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించింది. భారత కమ్యూనిస్టు పార్టీ కోసం 32 మంది ప్రాణాలు బలివ్వ డమే కాక ఆ పోరాటంలో ఎన్‌వి రమణ, సురవరం సుధాకర్‌రెడ్డి, అజీజ్ బా షా తదితరులు పోరాట ఫలితమే అన్నారు. అలాంటి వాటిని అమ్మే కా ్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెట్రోల్ ధర, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో రూ. 11 రూపాయలు ఎక్కువగా ఉందని, కానీ రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది ఆటోలతో జీవనం సాగిస్తున్నారని, ఈ ప్రభుత్వం రెండు లక్షల మంది ఆటోవాలలకు మాత్రమే డబ్బులు అకౌంట్‌లో వేసి గొప్పలు చెప్తున్నారని, మిగిలిన 10లక్షల ఆటోవాళ్ళ పరిస్థితి ఏంటని అన్నారు. ఇసుక మాఫియా మద్యం, మాఫియా ప్రభుత్వం నడిపి సు ్తంద నడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బొంతలపల్లి సర్వే నెంబర్ 85లో పేద ప్రజలు గుడారాలు వేసుకున్నారని వారికి పట్టాలు మంజూరు చేసే వరకు భారత కమ్యూనిష్టు పార్టీ పోరాటాలు ్ెాగిస్తుందన్నారు. దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వా ధీనం చేసుకోవడంలో అధికారు లు అలసత్వం వహిస్తున్నారన్నా రు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

తనకల్లు మండలంలో ని బొంతల పల్లిలో దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురై ందని వాటిపై విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. పత్రికల్లో ప్రచురించినా అధికారులలో ఎలాం టి చలనం లేదని ఎవరూ స్పందించకుంటే ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్య త సిపిఐ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణ, వల్లం రాజేంద్రప్రసాద్, డివిజన్ కార్యదర్శి కదిరెప్ప, మండల కార్యదర్శి రెడ్డెప్ప, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మదునా యక్, ఏఐకెఎస్ జిల్లా అధ్యక్షులు హనుమంతరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి రాజేష్,

## పవిత్ర హజ్‌యాత్రకు వెళుతున్న హాజీలకు విందు ఏర్పాటు చేసిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త

పవిత్ర హజ్‌యాత్రకు వెళుతున్న హాజీలకు తాడిపత్రి పట్టణంలోని అబుల్‌కలాంఆజాద్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష గురువారం విందు ఏర్పాటు చేయడంతో పాటు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాష మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ముమ్ముందు ఇలాంటి కార్య క్రమాలు చేపడతామన్నారు. ప్రజలు బాగుండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ముస్లింసోదరులు పాల్గొన్నారు.



హజ్‌యాత్రకు వెళుతున్న వారిని సన్మానించిన దృశ్యం

## నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బి.లక్ష్మీనాయక్

పెద్దపప్పూరు, జూన్ 1 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండల తహశీ ల్దారంగా బి.లక్ష్మీ నాయక్ గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాప్తాడు తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై పెద్దప ప్పూరుకు వచ్చారు. అలాగే పెద్దపప్పూరు తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న షర్మిల ఆత్మకూరు మండలానికి బదిలీపై వెళ్లారు.



నూతన తహశీల్దార్ బి.లక్ష్మీ నాయక్

## తహశీల్దార్‌కు ఘనసన్మానం

యల్లనూరు, జూన్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురు వారం తహశీల్దార్ రమాదే విని ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ రమాదేవి బుక్కరా యసముద్రం మండలానికి బదిలీ కావడంతో విఆర్‌ఒలు సన్మాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసి తహశీల్దార్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఆర్‌ఒలు మాట్లాడుతూ తహశీల్దార్ రమాదేవి బదిలీపై వెళుతు న్నందుకు చాలా బాధగా వుందన్నారు. మాకు భూ సమస్యలు తెలియనివి తహశీల్దార్ దగ్గరుండి సమస్యలు పరిష్కరించేవారన్నారు. రైతులకు సంబంధించి ఆన్‌లైన్ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరి ంచేవారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, విఆర్‌ఒలు భీమరామేశ్వర్‌రెడ్డి, వినోద్, హేమలత, వాణి, సరళ, రవి, గౌతం, గంగన్న, గురుమూర్తి, శంకరప్రసాద్, శిల్ప, రేణుక, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ రమాదేవిని సన్మానిస్తున్న దృశ్యం

## పలు వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్డులోని టిటిడి కళ్యాణమండపం, ఎఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి రమేష్‌రెడ్డితో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



వధూవరులతో రమేష్‌రెడ్డి

# వర్షాభావ పరిస్థితి.... కృత్రిమ వర్షాలకు తుంగభద్ర రైతుసంఘం డిమాండ్

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త ; నైరుతి రుతుపవనాలు బలహీనంగా ప్రవేశించడంతో ఈసారి ఖరీఫ్ సీజన్‌లో కురిసే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నదని, గత సంవత్సరం ఇదే సమయానికి తుంగభద్ర డ్యాంలో 34 టీఎంసీల నీరు ఉండేది, ప్రస్తుతం కేవలం 4 టీఎంసీలు మాత్రమే నీరు ఉన్నదని, ఇది రైతులకు ఆందోళనకరంగా ఉన్నదని, తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృత్రిమ వర్షాలు (క్లౌడ్ సీడింగ్) కురిపించే కార్యాన్ని చేపట్టాలని తుంగభద్ర రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బళ్లారిలో మీడియా ప్రతినిధులతో తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల ఈదురుగాలులు, పిడుగులు, అకాల వర్షాల కారణంగా రైతులు వందలాది హెక్టార్లలో పండించిన ఉద్యానవన పంటలు హానీకి గురయ్యాయని, ఇప్పటివరకు వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయ కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు.

అనాదిగా వస్తున్న పద్ధతుల ప్రకారం రైతులు అనేక దేవస్థానాల్లో వర్షం కోసం ప్రత్యేక పూజలు, సప్తభజ నలు చేస్తున్నారన్నారు. మలెనాడు ప్రాంతంలోనూ వర్షాలు కురవకపోవడంతో తుం గ, భద్రా నదులు ఖాళీగా కనిపిస్తున్నాయని, దీంతో బైలు భూముల్లో వ్యవసాయం చేసే రైతులు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. తుంగభద్ర జలాశయం ఆధారంగా ఆయకట్టు రైతులు కూడా ఖరీఫ్ పంట విత్తనసాగుకు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న హెచ్.కె. పాటిల్ గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కృత్రిమ వర్షాల కార్యం జరిపాం ని, ఈసారి వ్యవసాయశాఖ, ఉద్యానవ నశాఖలు సంయు క్తంగా ప్రభుత్వ సహకారంతో క్లౌడ్‌సీడింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. కొప్పళ, రాయచూరు, విజయనగర, బళ్లారి జి ల్లాల్లో కృత్రిమ వర్షాలు కురిపిస్తే రైతులకు ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు సుధీర్ఘంగా ఆలోచన చేసి, క్లౌడ్ సీడింగ్‌కు ముందుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.



దరూరు పురుషోత్తంగౌడ

## వివాహానికి హాజరైన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని ఎఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన శివారెడ్డి కుమారుని వివాహానికి వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్‌చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



నూతన వధూవరులతో ఫయాజ్‌బాష

## నీటికుంటలో పడి ఇరువురు మృతి

యల్లనూరు, జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామ సమీపంలోని నీటికుంటలో పడి అంకప్ప (58) అనే వ్యక్తితో పాటు గిరిగారి కిరణ్ (14) అనే యువకుడు నీటికుంటలోపడి మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. మల్లాగుండ్ల గ్రామానికి చెందిన అంకప్ప, కిరణ్ ఇరువురు కుందేళ్ల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు గడ్డంవారిపల్లి వద్ద వున్న నీటికుంటలో కిరణ్ పడడంతో ఇతరాకాపోవడంతో అంకప్ప కూడా నీటిలో దిగాడు. దీంతో ఇరువురు నీటిలో మునిగిపోయి మృతి చెందారు. విషయ ం తెలుసుకున్న ఎస్ఐ రామకృష్ణ సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



కుంటలో పడి మృతి చెందిన దృశ్యం

# బళ్లారి జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు సీఎం తీసుకునే నిర్ణయంపై ఉంటుంది

## - విధానసౌధలో తన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త ; రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి, రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర గురువారంనాడు బెంగళూరులోని విధానసౌధలో తన కార్యాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణతో కార్యాలయంలో శాంతి, శుద్ధి పూజలు చేశారు. తన సతీమణితో కలిసి ఉదయం 9;45 గంటలకు నూతన కార్యాలయం ప్రారంభించిన బి.నాగేంద్ర మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌లు తనకు రెండు శాఖలను కేటాయించారని, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు అప్పగిస్తే సమర్థవంతంగా కార్యం నిర్వహిస్తానని తెలిపారు. ఆయాశాఖల అధికారులతో సమన్వయం సాధించి జోడెద్దులు మాదిరిగా కర్తవ్యం నిర్వహిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువజనులందరికీ తన యువజన శాఖ నుంచి లభించే సౌలభ్యాలను కల్పించడం ద్వారా రాష్ట్రంలో యువ సబలీకరణకు శ్రమిస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దేశం మెచ్చే రీతిలోనే అన్ని గ్యారెంటీ కార్డ్ యోజనలను జారీలోకి తీసుకొస్తారని తెలిపిన ఆయన, ఇటీవల జరిగిన సెషన్‌లో ఈ విషయంపై గ్యారెంటీ యోజనలు సమర్థవంతంగా జారీలోకి తీసుకొ స్తామని ప్రసంగం చేశారని, అత్యుత్తమ పాలన అందించడం ద్వారా గ్యారెంటీ కార్డుల యోజ నల సక్రమ జారీకి అవసర మైన నిధులు సమీకరిస్తారని, ఈ మేరకు తనకు విశ్వాసం ఉన్నద ్న్నారు. మంత్రి బి.నా గేంద్ర ధర్మపత్ని మంజుశ్రీ, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి టి.పద్మ, కమలా మర్రి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంప్రసాద్, ముండ్రగి నాగరాజ్, గుమ్మనూరు జగన్నాథ్, గుగ్గరహట్టి ఉమాపతి, బి.ఆర్.ఎల్. శీన, ముది మల్లయ్య, బెణకల్ బసవరాజగౌడ, సోదరుడు వెంకటేష్‌ప్రసాద్, అల్లుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న బళ్లారి రూరల్ ఎమ్మెల్యే, రాష్ట్ర యువజనశాఖ మంత్రి బి.నాగేంద్ర

## ప్రాంగణ ఉద్యోగ నియమకాలు

ఎస్కేయూ, జూన్ 1,ప్రభా తవార్త:

ఎస్కేయూని వర్సిటి ఫా ర్మశీ కళాశాల ప్రాగణములు ఉద్యో గ నియమకాలు జరిగాయి. ఈ నియమకాలు ప్రిన్సిపల్ డా.జి.సోమశేఖర్,డా.వరలక్ష్మి దేవి,ప్లేస్‌వె ంట్ ఆఫీసర్ పర్యవేక్ష ణలో నిర్వ హించడమైనది. దాదాపు 95 మంది హాజరు కాగ అందులో 39 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను రెక్టార్ మల్లికార్జునరెడ్డి, రిజిస్టర్ లక్ష్మయ్య, ప్రిన్సిపల్ సోమశేఖర్ రాజు అభినందించారు.



ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

## ఓబులేసుకోనలో స్వాతి నక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనర సింహ స్వామి ఆల యంలో గురువారం స్వామివారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతి నక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు నంద శర్మ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశ్వక్సేనారాధన, వాసుదేవపుణ్యాహవాచనము, నవకలశ స్థాపన, తిరుమంజనసేవ, ప్రాకారోత్స వం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్స వ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.



శ్రీలక్ష్మీనరసి ంహస్వామిని అలంకరించి న దృశ్యం

## పోరాటం చేసే వారిపై కేంద్రం చర్యలు సరికాదు - సంయుక్త కిసాన్‌మోర్చా ప్రతిఘటన



డి.సి. కార్యాలయం ఎదుట ప్రతిఘటన జరుపుతున్న సంయుక్త కిసాన్‌మోర్చా రైతు నాయకులు

బళ్లారి, జూన్01, ప్రభాతవార్త ; దేశంలో జరిగే అన్యాయం, అక్రమాలపై, దౌర్జ న్యాలపై పోరాటం చేసేందుకు ప్రజలకు స్వాతంత్ర్యం ఉన్న దని, అయితే కేంద్ర ప్రభుత్వం పోరాటం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం సరికాదని, ఇది ఖండనీయమని సంయుక్త కిసాన్‌మోర్చా ఆరోపించింది. జిల్లాధికారి కార్యాలయం వద్ద కిసాన్‌మోర్చాకు చెందిన వివిధ రైతు సంఘాల నాయ కులు, కార్యకర్తలు గురువారంనాడు ప్రతిఘటన చేపట్టి, కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఢిల్లీలో రెజ్లర్లపై పోలీసులు ఉక్కు పాదం మోపి విచక్షణారహితంగా వ్యవహరించి వారిని అరెస్టు చేయడం చట్ట వ్యతిరేకమని ఆరోపించారు. ఢిల్లీలో మాత్రమే కాదు, యావత్ భారతదేశంలో మహిళా కుస్తీ క్రీడాకారుల పోరాటానికి మద్దతునిస్తూ ఆందోళనలు వ్యక్తమవుతున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, ముమ్ముందు ప్రజల నుంచి తీవ్రస్థాయి పోరాటాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కర్ణాటక ప్రాంత రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వి.ఎస్.శివశంకర్, కర్ణాటక రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.మాధవరెడ్డి తదితర సంఘాల నేతృత్వంలో చేపట్టిన ప్రతిఘటనలో రైతు నాయకులు, మహిళలు పోరాటం చేసే హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఈ సందర్భ ంలో జిల్లాధికారి ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంలో ఏఐకెకేఎంఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, కర్ణాటక రైతు సంఘం నాయకులు సంగనకల్లు క్రిష్ణప్ప, గురళ్లి రాజా, సభ్యులు లేపాక్షి, ప్రభాకర్‌రెడ్డి, ఓంకారిగౌడ తదితరులు ప్రతిఘటనలో పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామ నివాసం కె.లక్ష్మిదేవి, కీ.శే. రామాంజి నేయులు కుమార్తె అంజలి వివాహానికి గురువారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . నిరుపేద కుటుం బాలకు ఆర్థిక సాయం అందించడం సంతోషకరమని, వారి వైవాహిక జీవి తం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

## ఎస్కేయూ ప్రొఫెసర్ సుధాకర్‌బాబుకు తానా సభలకు ఆహ్వానం

అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో

అమెరికా దేంలో జులై 7, 8, 9 తేదీల్లో జరిగే తానా సభలకు అనంతపురం ఎస్కేయూ యూని వర్సిటీ ప్రొఫెసర్ సుధాకర్ బాబుకు ఆహ్వానం అంది ంది. తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా పేరుతో తన సభలను నిర్వహిస్తున్నారు. అమెరికాలోని పిలదిలిపియాలో జరుగు 23వ తానా సభలకు ప్రొఫెసర్ సుధాకర్ బాబుకు స్పెషల్ గెస్ట్‌గా హాజరు కావాలని ఆహ్వా నం అందింది. తానా అధ్యక్షులు ఆంజినేయ చౌదరి, 23వ తానా సభల కోఆర్డినేటర్ రవి పొ ట్లూరు నుంచి ఈ మేరకు సుధాకర్‌బాబుకు ఆహ్వానం అందింది.



ప్రొఫెసర్ సుధాకర్‌బాబు

## ఘనంగా హెడ్‌కానిస్టేబుల్ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని కృష్ణాపురం మూడవ రోడ్డులో పెద్దపప్పూరు హెడ్ కానిస్టేబుల్ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలను సాయి ట్రేడర్స్ ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ట్రేడ ర్స్ యజమాని సాయి మాట్లాడుతూ పోలీసు వ ్యవస్థలో హెడ్‌కానిస్టేబుల్ శివారెడ్డి మంచి కార్య క్రమాలు చేపడుతున్నారని సమాజం కోసం మంచి కోసం పాటుపడుతున్న శివారెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలపడంతో పాటు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార ్యక్రమంలో పలువురు పోలీసులు, వైసిపి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఓ శ్రీనివాసులు బదిలీ



మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి



ఏపిఓ శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపిఓగా పని చేస్తున్న శ్రీని వాసులు గురువారం అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంపిపి యోగేశ్వరి ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, ఏపిఓ శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో ఇన్ని రోజులు చక్కటి సహకారం అందించిన ఉపాధిహామీ సిబ్బంది, ఎంపిడిఓ అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాడికి మండలంలో గాలివాన బీభత్సం

యాడికి, జూన్ 1 ప్రభాతవార్త

యాడికి మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సానికి భారీ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. అదేవిధంగా విద్యుత్ తీగలు తెగి పడ్డాయి. పిన్నేపల్లి గ్రామంలో చెట్లకొమ్మల నేలపై పడడంతో గొర్రెపల్లి మృతి చెందింది. ఊహించని విధంగా పెనుగాలులు, భారీ వర్షం కురవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కురిసిన అరగంటకే రాయలచెరువులోని పలు కాలనీల్లో వర ్ష నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అకాల వర్షం, పెనుగాలులకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గాలివాన బీభత్సానికి రైతులు సాగుచేసుకున్న అరటి, తదితర పంటలు నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

